RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం , అక్టోబర్ 8 , 2026

# జర్నలిస్టుల హక్కుల గొంతుకగా టీజేఎంయు

- నేడు టీజేఎంయూ నియోజకవర్గ ప్రథమ మహాసభ
- అశ్వారావుపేట కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో చారిత్రక సదస్సు
- జర్నలిస్టుల సంక్షేమం, భద్రతపై గళమెత్తనున్న తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, యూనియన్ రాష్ట్ర నాయకత్వం

**అశ్వారావుపేట అక్టోబర్ 7 (తెలంగాణ వాణి)**

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, సమాజహితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధనకు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయు) సమర శంఖం పూరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో నేడు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుంది. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విలేకరుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణే ప్రధాన అజెండాగా సాగనున్న ఈ మహాసభలు నియోజకవర్గ పాత్రికేయ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయి.

సవాళ్ల సుడిగుండంలో కలం యోధులు

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, పాలకులను ప్రశ్నించే జర్నలిజం నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అవినీతి, అక్రమాలను నిగ్గదీస్తున్నారన్న కక్షతో విలేకరులపై అక్రమ పోలీసు కేసులు బనాయించడం, వేధింపులకు గురి చేయడం నిత్యకృత్యమైంది. జాతీయ స్థా ఎయిలో కలం వీరులపై భౌతిక దాడులు, కిరాయిముఠాలతో హత్యలు చేయి స్తున్న దారుణ పరిస్థితులు నెలకొన్నాయి మరో వైపు పాలకులు జర్నలిస్టుల కనీస సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపో వడం చిన్న పెద్ద మీడియా సంస్థలనే వివక్షతో అవమానాలకు గురి చేయడం పరిపాటిగా మారింది. దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాలు సైతం క్షేత్రస్థాయి విలేకరుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవడంతో జర్నలిస్టులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఈ గడ్డు పరిస్థితుల్లో విలేకరుల పక్షాన నిలబడి వారి గొంతుకగా పోరాడేందుకు ఒక బలమైన శక్తిగా 'తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్' ఆవిర్భవించింది.

హాజరుకానున్న ప్రజాప్రతి నిధులు, రాష్ట్ర నాయకత్వం

నేడు జరగనున్న ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్, అశ్వారావుపేట సీఐ పింగళి నాగరాజు రెడ్డి, యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్, జి. ఉదయ రాఘవేంద్రలు ముఖ్య వక్తలుగా పాల్గొని జర్నలిస్టులకు దిశా నిర్దేశంచేయనున్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సు స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి ఐక్యతకు బలమైన వేదికగా నిలవనుంది.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై తిరుపతి



**టేకులపల్లి, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టేకులపల్లి ఎస్సై తిరుపతి సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, సీఐ బత్తుల సత్యనారాయణ సూచనలతో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బ్యాంకు అధికారి పేరుతో ఫోన్ చేసి ఓటీపీ అడగడం, లాటరీలు వచ్చాయని చెప్పడం, ఉద్యోగాల పేరుతో మోసం చేయడం, క్యూఆర్ కోడ్‌లు లేదా అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకు వివరాలు, ఏటీఎం నంబర్, ఓటీపీ, పాస్‌వర్డ్, ఆధార్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు తాము తెలుసుకున్న విషయాలను తల్లిదండ్రులు, బంధువులకు తెలియజేసి వారిని కూడా సైబర్ మోసాలపై అప్రమత్తం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ నిరసన

- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్






**అచ్చంపేట, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి న్యూస్)**

ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు అచ్చంపేటలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ సారథ్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి, తొలగించిన పేర్లను పునఃపరిశీలించి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఫారం-6 ప్రక్రియలో లోపాలను సరిచేసి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని కోరారు. రాబోయే ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, ఎన్నికల సంఘం మాత్రం ఎస్ఐఆర్ నిర్ణయాలు పూర్తి కమిషన్ ఏకగ్రీవ ఆమోదంతోనే జరిగాయని తెలిపింది.

## ఘనంగా కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య 33వ వర్ధంతి



**తల్లాడ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య 33వ వర్ధంతి వేడుకలను సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకుడు నల్లమోతు మోహన్‌రావు కృష్ణయ్య స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పులి వెంకట నరసయ్య కొబ్బరికాయ కొట్టగా, వార్డు సభ్యుడు, సీపీఎం నాయకుడు సూదా హనుమంతరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కె.వి.), నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ల దేవేంద్రరావు, రాములు, ఆమర్లపూడి భవాని, ముచ్చింతల చెన్నయ్య, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## సరిహద్దు ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

రూ.12 లక్షలతో నూతన ఇన్‌పేషెంట్ వార్డు ప్రారంభం






**అశ్వారావుపేట, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**

తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అశ్వారావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ. 12 లక్షలతో నిర్మించిన నూతన ఇన్‌పేషెంట్ వార్డును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో బి.రాహుల్ బుధవారం ప్రారంభించారు. ఐటీడీఏ ప్రత్యేక నిధులు రూ. 5 లక్షలతో సమకూర్చిన అత్యాధునిక వైద్య పరికరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధారుక్మిణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు రావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరాలకు అనుగుణంగా డెంటల్ చైర్లు, రోగుల మంచాలు, ఆక్సిజన్ సిలిండర్లు, ఫీటల్ డాప్లర్లు తదితర పరికరాలు సమకూర్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆసుపత్రిని మరింత ఆధునికీకరిస్తామని పేర్కొన్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు స్థానికంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఐటీడీఏ సహకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో సైదులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, ఆర్ఎంవో మౌనిక, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో చిరు వ్యాపారుల జీవనోపాధి కాపాడాలి



- గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు జారీ చేసి రక్షణ కల్పించాలి

**ఎర్రుపాలెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి ఖమ్మం బ్యూరో)**

రోడ్డు విస్తరణ పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే దశాబ్దాలుగా రహదారి పక్కన వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో పండ్లు, పూలు, టిఫిన్, టీ, ఫాస్ట్‌ఫుడ్, కూరగాయల దుకాణాలు, బడ్డీలు, తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. రోడ్డు విస్తరణకు మార్కింగ్ ఇచ్చి దుకాణాలను తొలగించాలని అధికారులు ఒత్తిడి చేస్తుండటంతో వ్యాపారులు ఆందోళన చెందుతు న్నారని పేర్కొన్నారు. చిరు వ్యాపారులను చట్టప్రకారం గుర్తించి గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు జారీ చేసి రక్షణ కల్పించాలని కోరారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టకముందే మండల కేంద్రంలోని ప్రధాన రింగ్ సెంటర్ చౌరస్తా వద్ద వ్యాపారులకు స్థలం కేటాయించి షటర్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దూదిగం బసవయ్య, దివ్వెల వీరాంజనేయులు, నక్కా పుల్లారావు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## గిరిజనులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ప్రభుత్వ భూముల సర్వే

ఇళ్ల నిర్మాణానికి గుర్తించిన స్థలాల పరిశీలన: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**అశ్వారావుపేట, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**



అశ్వారావుపేట నియోజకవర్గంలో నిరుపేద గిరిజనులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేపట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ అంకిత్ సూచనల మేరకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో బి.రాహుల్ తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని గిరిజనులు అధికంగా నివసించే గ్రామాల్లో గుర్తించిన ప్రభుత్వ స్థలాల వివరాలను మండలాల వారీగా అధికారులు సమర్పించారు. గ్రామాలకు సమీపంలో స్థలాలు ఉన్నాయా, రోడ్డు కనెక్టివిటీ, విద్యుత్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఐటీడీఏ పీవో బి.రాహుల్ దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో గుర్తించిన ప్రభుత్వ స్థలాలను తహసీల్దార్లతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు కిషోర్, మురళి, స్వర్ణ, జగదీశ్వర్ ప్రసాద్, పీవీటీజీ అధికారి గన్యా తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్ల మధ్యలోనే దోబీ ఘాట్లు

ఇళ్ల మధ్య నిర్మాణంపై స్థానికుల అభ్యంతరం.. వర్షపు నీటితో ఇబ్బందులు



**తల్లాడ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మేజర్ కాలువ ఆధునికీకరణ పనులు స్థానిక నిరుపేదలకు ఇబ్బందిగా మారాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఎన్ఎస్‌పీ కాలువను సీతారామ ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేసే పనుల్లో భాగంగా కాలువను వెడల్పు చేసి ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించారు. దీంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక స్వల్ప వర్షానికే ఇళ్ల పరిసరాల్లో నీరు నిలిచిపోతోందని తెలిపారు. ఇదిలా ఉండగా నివాస గృహాలకు అత్యంత సమీపంలో దోబీ ఘాట్ల నిర్మాణం చేపట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్య దోబీ ఘాట్లు నిర్మించడం వల్ల చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దోబీ ఘాట్లను నివాస ప్రాంతాలకు దూరంగా నిర్మించాలని, ఇళ్ల వద్ద వర్షపు నీరు నిలవకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దొడ్డా కృష్ణయ్య ఆశయాలను యువత కొనసాగించాలి




- సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శిలం సత్యనారాయణరెడ్డి

**తల్లాడ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**

అమరజీవి కామ్రేడ్ దొడ్డా కృష్ణయ్య ఆశయాలను నేటి యువత కొనసాగించాలని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శిలం సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. తల్లాడలోని సీపీఎం కార్యాలయంలో కృష్ణయ్య 33వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి శిలం సత్యనారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం, కులమత బేధాలు లేని సమసమాజ నిర్మాణం కోసం దొడ్డా కృష్ణయ్య నిరంతరం పోరాడారని తెలిపారు. ప్రజా ఉద్యమాల కోసం కృషి చేసిన కృష్ణయ్యను భూస్వాములు హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 33 ఏళ్లు గడిచినా అన్నారుగూడెం, పరిసర ప్రాంత ప్రజల మదిలో ఆయన చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై యువత స్పందించి ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని, కృష్ణయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, సైదులు, షేక్ మస్తాన్, పులి వెంకట నరసయ్య, భూమా శ్రీనివాసరావు, అమర్లపూడి భవాని, కుసులూరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా తూము నరసింహారావు, నల్లగట్ల కృష్ణ

**తల్లాడ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**

తల్లాడ మండల రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తెలగవరం గ్రామానికి చెందిన తూము నరసింహారావు, కార్యదర్శిగా గొల్లగూడెంకు చెందిన నల్లగట్ల కృష్ణను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పత్తిపాటి ఏసోబు, ఉపాధ్యక్షుడిగా మేడేపల్లి వెంకటాచారి, కోశాధికారిగా బానోతు బాలకృష్ణ, మహిళా ప్రతినిధిగా రాయల బిందు మాధవిని నియమించారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రభుత్వం నుంచి అందే రాయితీలు సకాలంలో అందేలా చూస్తామని తెలిపారు

## పత్తి రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- 8 జిన్నింగ్ మిల్లులు కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై.. కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి ఖమ్మం బ్యూరో)**



2026--27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరకు పత్తి విక్రయించాలంటే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. పత్తిలో తేమ శాతం 8-12 శాతం లోపు ఉండేలా సిద్ధం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని తెలిపారు. జిల్లాలో ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని 8 జిన్నింగ్ మిల్లులను సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు వెల్ల డించారు. పత్తిని మార్కెట్‌కు తీసుకురాకముందు జిల్లాలోని 129 రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన మాయిశ్చర్ మీటర్లతో తేమ శాతాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. తేమ అధికంగా ఉంటే ధరలో కోత పడుతుందని తెలిపారు. కౌలు రైతులు సీసీఐ కొనుగోళ్ల కోసం ముందుగానే తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకో వాలని, ఆధార్ ధృవీకరణ పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. రైతుల సందేహాల కోసం వాట్సాప్ హెల్ప్‌లైన్ 8897281111, టోల్‌ఫ్రీ నంబర్ 18005995779ను సంప్రదించాలని పేర్కొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం , అక్టోబర్ 8 , 2026

## ఐక్య కూటమి గెలిస్తేనే ఆర్టీసీని పరిరక్షించుకోగలం

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహారావు**



**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**
ఆర్టీసీ సంస్థను ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య కూటమి గెలుపే మార్గమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహారావు అన్నారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్‌డబ్ల్యూఎఫ్, టీఎంయూ, టీడబ్ల్యూయూ, ఐఎన్‌టీయూసీ ఐక్య కూటమికి మద్దతుగా బుధవారం కొత్తగూడెం బస్ డిపోలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మందా నరసింహారావు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను కాపాడేందుకు నిరంతరం పోరాడుతున్న సంఘాలకే కార్మికులు అండగా నిలవాలని కోరారు. సంస్థను ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఐక్య కూటమి సంఘాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా కార్మికులపై పని భారాన్ని పెంచుతూ, ఆ పనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్య కూటమి విజయం సాధిస్తే కార్మికులకు మెరుగైన పే స్కేల్ సాధించేందుకు పోరాడుతుందని, ప్రతి కార్మికుడి సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.
కార్మికులపై పని భారం పెంచితే దాన్ని తగ్గించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బాణం గుర్తుకు, రీజియన్‌లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఐక్య కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్టీసీ కార్మికులను కోరారు. ఏఐటీయూసీ ఎంప్లాయీస్ యూనియన్ గతంలో గెలిచిన సందర్భాల్లో ఆర్టీసీ విలీనం పేరుతో హామీలు ఇచ్చి, అనంతరం కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ప్రభుత్వ అనుకూల విధానాలకు మద్దతుగా నిలిచే సంఘాలకు కాకుండా కార్మికుల పక్షాన పోరాడే ఐక్య కూటమికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్, డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల నాగేశ్వరరావు, ఇస్నాపల్లి శామ్యూల్, టీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు అనిల్, నందిపాటి రమేష్, ప్రమోద్, రామకృష్ణ, షరీఫ్, శివ, నసూర్, రాంబాబు తదితరులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## 16 జబ్బుల సర్క్యులర్ ప్రకారం మెడికల్ ఇన్వాలిడేషన్ చేయాలి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహారావు**



**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి)**
సింగరేణిలో గతంలో అమలులో ఉన్న సర్క్యులర్ ప్రకారం 16 రకాల అనారోగ్యాలతో బాధపడుతున్న కార్మికులను మెడికల్ ఇన్వాలిడ్‌గా ప్రకటించి, వారి డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వేతన కమిటీ సభ్యుడు మందా నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం వీకేసీఎం ఓసీలో జరిగిన పిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ మెడికల్ బోర్డులు కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగేలా నిర్వహించాలని కోరారు. కాలు విరిగిన కార్మికులు, గుండెకు స్టెంట్లు వేసుకున్న వారికి అండర్‌గ్రౌండ్‌లో ఫిట్‌గా, సర్ఫేస్‌కు మాత్రమే అనుమతి ఇవ్వడం అన్యాయమన్నారు. గత 15 నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు ప్రక్రియ పునరుద్ధరించినప్పటికీ ప్రస్తుతం అతి తక్కువ మందినే అన్‌ఫిట్‌గా ప్రకటిస్తున్నారని విమర్శించారు. దీనివల్ల కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. అన్ని కార్మిక సంఘాలను సమానంగా పరిగణించి, పాత సర్క్యులర్ ప్రకారం మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎలగొండ శ్రీరామ్మూర్తి రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు భుక్యా రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయిస్తా

**- అన్నదాతలు, డ్వాక్రా మహిళల జీవనోపాధికి భరోసా: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**



కొత్తగూడెం రైతుబజార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించి రైతులు, డ్వాక్రా మహిళలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా 29వ డివిజన్‌కు చెందిన రైతు బజార్ వ్యాపారులు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను వివరించారు. 2021 ఏప్రిల్‌లో ఆరు నెలల్లో మార్కెట్ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి తాత్కాలిక రైతుబజార్‌కు తరలించారని, అయితే ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తికాక ఎండ, వానలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రైతుబజార్‌లో కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న 130 మంది రైతులు, 16 మంది డ్వాక్రా సంఘాల సభ్యుల ఇబ్బందులు తనను కలచివేశాయన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన మార్కెట్ నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించేలా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. మార్కెట్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేసి వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. అన్నదాతలు, పేద మహిళల జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని, పేద వర్గాల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యుడు గెడ్డాడు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌ను తక్షణమే రద్దు చేయాలి



**- ఖమ్మం నిరసనకు తల్లాడ నుంచి భారీగా తరలిరావాలి: కాంగ్రెస్ పిలుపు**



**తల్లాడ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**
అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అక్టోబర్ 8న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమానికి తల్లాడ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. తల్లాడ మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మండల ఇన్‌చార్జి ముదుముంతల గంగరాజు, జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్‌చార్జి పమ్మి అశోక్ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ఒక్క అర్హుడి ఓటు హక్కు కోల్పోకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే నిరసనను విజయవంతం చేసేందుకు తల్లాడ మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. "ఓటు మన హక్కు.. ఓటు మన భవిష్యత్తు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాల్సిందే" అని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దండేటి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్‌కుమార్, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, కంచ పోగు వెంకటేశ్వర్లు, నున్న శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి (బాలాజీ), రేగళ్ల శ్రీనివాసరావుతో పాటు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం బోనస్ చెల్లించాలి



**- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా**

**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**
సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు 2025--26 వార్షిక నికర లాభాల నుంచి 10 శాతం బోనస్ చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే. సీతారామయ్య, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. రాసుద్దీన్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న వివక్షను విడనాడాలని కోరారు. ఈ డిమాండ్‌తో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్. సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతారామయ్య, రాసుద్దీన్ మాట్లాడుతూ సింగరేణిలో సుమారు 38 వేల మంది పర్మినెంట్ కార్మికులతో పాటు 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థలోని అన్ని విభాగాల్లో కాంట్రాక్టు కార్మికుల సేవలు కీలకంగా ఉన్నాయని పేర్కొన్నారు.
కాంట్రాక్టు కార్మికులకు వార్షిక లాభాల్లో బోనస్ చెల్లించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గతంలో అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. 2023 నవంబర్‌లో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని నిర్వహించిన ఉద్యమం సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు రూ.10 వేల బోనస్ చెల్లిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. అయితే 2024లో ఇచ్చిన హామీకి భిన్నంగా కేవలం రూ.5 వేల బోనస్ మాత్రమే చెల్లించిందని ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష చూపకుండా 2025--26 వార్షిక నికర లాభాల నుంచి 10 శాతం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, డి. ప్రసాద్, ఏరియా అధ్యక్షుడు మోత్కూరు మల్లికార్జున్ తదితరులు ప్రసంగించారు. కె. వాసు, రాజేశ్వరి, కరుణ, రాధ, సంధ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 52వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ ఛాంపియన్‌షిప్

**- కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం**



**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అక్టోబర్ 10 నుంచి నిర్వహించనున్న 52వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ ఛాంపియన్‌షిప్-2026కు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్‌రాజ్‌లను కలిసి ఆహ్వానించారు. అసోసియేషన్ చైర్మన్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఛాంపియన్‌షిప్ ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి బాలిక క్రీడాకారిణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో పోటీల నిర్వహణ, భద్రత, అవసరమైన సదుపాయాలపై ఎస్పీతో చర్చించారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం సమన్వయంతో కృషి చేయడం అభినందనీయమని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## రాహుల్‌గాంధీని నిర్బంధించడం ప్రజాస్వామ్యంపై దాడి

**బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: కొత్వాల శ్రీనివాసరావు**



**పాల్వంచ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**
ఎన్నికల సంఘం వ్యవహారాలపై నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐసీసీ నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, ఎంపీ ప్రియాంకగాంధీతో పాటు విపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యంపై దాడి అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల

## వన్‌టౌన్ సీఐ కరుణాకర్ సేవలు అమోఘం

**జైబీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం వన్‌టౌన్ సీఐగా కరుణాకర్ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. బదిలీపై వెళ్తున్న కరుణాకర్‌ను బుధవారం పోలీస్‌స్టేషన్‌లో శాలువాతో సన్మానించారు. గత నాలుగేళ్లుగా ఎన్నికలు, పండుగల సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి శాంతిభద్రతలను కాపాడారని కామేష్ ప్రశంసించారు. కరుణాకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ వీరునాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, బంటు నరేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 12వ జేబీసీసీఐ ఏర్పాటుకు వ్యూహాత్మక కార్యాచరణకు శ్రీకారం

**- కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాటమే లక్ష్యం**

**- బీఎంఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ జాతీయ సమావేశాలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):**
బొగ్గు పరిశ్రమలో కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం మరింత సమర్థవంతమైన ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించేందుకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అనుబంధ అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్) 114వ వర్కింగ్ కమిటీ సమావేశం పశ్చిమ బెంగాల్‌లోని ఈసీఎల్ రాణిగంజ్‌లో నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశానికి దేశంలోని తొమ్మిది రాష్ట్రాల నుంచి 93 మంది ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో బొగ్గు పరిశ్రమ కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, సంస్థాగత బలోపేతం, సంఘం విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మారుతున్న పారిశ్రామిక పరిస్థితులకు అనుగుణంగా ఏబీకేఎంఎస్‌ను మరింత బలోపేతం చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన ఉద్యమాలను నిర్మించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జాతీయ నాయకుడు, బొగ్గు పరిశ్రమ ఇన్‌చార్జి కే. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం సంఘటితంగా, ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు పరిశ్రమలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని సంస్థాగతంగా మరింత బలపడాలని సూచించారు.




జూలై 1, 2026 నుంచి 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ-12) ఏర్పాటు కావాల్సి ఉన్నప్పటికీ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ్ నాయక్ తెలిపారు. జేబీసీసీఐ-12ను త్వరితగతిన ఏర్పాటు చేయించేలా ప్రభుత్వం, బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలపై వ్యూహాత్మక ఒత్తిడి తీసుకురావడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రత, వైద్యం, సంక్షేమం, సామాజిక భద్రతతో పాటు ఇతర హక్కులకు జేబీసీసీఐ కీలక వేదికగా ఉందన్నారు. జేబీసీసీఐ-12 ఏర్పాటు మరింత ఆలస్యం కాకుండా ప్రభుత్వం, యాజమాన్యాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను కేవలం చర్చలకే పరిమితం చేయకుండా సంఘటిత శక్తితో పరిష్కారం దిశగా ముందుకు తీసుకెళ్లడమే ఏబీకేఎంఎస్ లక్ష్యమని మాధవ్ నాయక్ స్పష్టం చేశారు. సమావేశానికి బీఎంఎస్ జాతీయ నాయకుడు, బొగ్గు పరిశ్రమ ఇన్‌చార్జి కే. లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, సహప్రభారి సుధీర్ గురుడే,





ఏబీకేఎంఎస్ అధ్యక్షుడు సంజయ్ సింగ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి సుజిత్ కుమార్ సింగ్, సింగరేణి నుంచి ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ్ నాయక్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనారోగ్య కార్మికులకు అన్యాయం చేయొద్దు

**1,800 మంది అన్‌ఫిట్ కోసం ఎదురుచూపులు**

**రీ-మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి: కొరిమి రాజ్‌కుమార్**



కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి)
తీవ్ర అనారోగ్య సమస్యలతో విధులు నిర్వహించలేని కార్మికులకు వైద్యపరంగా న్యాయం చేయాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు విధానాన్ని పునఃసమీక్షించి పారదర్శకంగా అన్‌ఫిట్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డుల్లో అన్‌ఫిట్ అవుతున్న కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. గుండెకు స్టెంట్లు వేయించుకున్న వారు, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారు, కఠిన విధులు నిర్వహించలేని కార్మికులకు కూడా న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 1,800 మంది కార్మికులు అన్‌ఫిట్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరి ఆరోగ్య పరిస్థితులను మరోసారి సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేకంగా రీ-మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య నివేదికలు, విధుల స్వభావం, శారీరక సామర్థ్యం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకుని అర్హులకు నిబంధనల ప్రకారం అన్‌ఫిట్ సర్టిఫికేషన్ ఇవ్వాలని కోరారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనే సంకల్పం

**- కొత్తగూడెంలో వికసిత్ భారత్ సంకల్ప సభ--సేవా జ్యోతి యాత్ర**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**




కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):
2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి పౌరుడు సంకల్పం తీసుకుని దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలోకి ప్రవేశించి ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి సేవలందిస్తూ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం కొత్తగూడెంలో వికసిత్ భారత్ సంకల్ప సభ--సేవా జ్యోతి యాత్ర నిర్వహించారు.
బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎస్. సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా, జిల్లా సంస్థాగత ఇన్‌చార్జి డాక్టర్ విజయచంద్రారెడ్డి పాల్గొన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ ద్వారా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, వివిధ కళాశాలల విద్యార్థులు వీక్షించారు.
ఈ సందర్భంగా ప్రధాని మోదీ 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ప్రతి పౌరుడు సంకల్ప దీక్ష తీసుకోవాలని పిలుపునిచ్చారు. కుల, మత రాజకీయాలకు తాము ప్రాధాన్యం ఇవ్వడం లేదని, దేశంలోని ప్రతి పౌరుడికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్--వి విల్ డూ ఇట్', 'మేక్ ఇన్ ఇండియా--వి విల్ డూ ఇట్', 'ఆత్మనిర్భర్ భారత్--వి విల్ డూ ఇట్', 'ఒలింపిక్ డ్రీమ్--వి విల్ డూ ఇట్' అంటూ ప్రధాని తన ప్రసంగంలో ప్రజల్లో స్ఫూర్తి నింపారు.
అనంతరం ముఖ్యఅతిథులు మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని కోరారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సేవా జ్యోతి యాత్ర ప్రారంభమై లక్ష్మీదేవిపల్లి వరకు కొనసాగింది.
కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు జీవీకే మనోహర్, కేవీ రంగాకిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోడియం



బాలరాజుతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ, ప్రతిపక్ష ఎంపీల అరెస్టులను ఖండించాలి

**- 13 కోట్ల ఓట్ల తొలగింపు ప్రజాస్వామ్య హత్యే..**

**- సీఈసీ రాజీనామా చేయాలి: శ్రీనివాస్‌రెడ్డి**



కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):
రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఓటర్ల జాబితాలో భారీగా అర్హులైన ఓట్లను తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని, సీఈసీ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా అక్టోబర్ 8న కొత్తగూడెం పాత బస్ డిపో సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ సెంటర్ వరకు నిరసన పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తదితర ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. పెద్దబాబు, లోసెట్టి నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు మంద హనుమంతు, బాల ప్రసాద్ పాసి, కనకం సూరిబాబు, బానోత్ రమేష్, పురుషోత్తం, చిరంజీవి, చారి తదితరులు పాల్గొన్నారు.

# మై హోమ్ జివెల్‌లో అగ్ని ప్రమాదం

**- షార్ట్‌సర్క్యూట్‌తో ఫర్నిచర్ దగ్ధం.. తప్పిన ప్రాణనష్టం**





మదీనాగూడ, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆఫీస్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ మై హోమ్ జివెల్ అపార్ట్‌మెంట్‌లో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కోరల్ బ్లాక్‌లోని 14వ అంతస్తు ఫ్లాట్ నంబర్ 1409లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఫ్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అపార్ట్‌మెంట్ వాసులు మంటలను గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఫ్లాట్‌లోని విలువైన ఫర్నిచర్ కాలిపోయినట్లు సమాచారం. ప్రాణనష్టం తప్పడంతో అపార్ట్‌మెంట్ వాసులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పొన్నెకంటి జయకుమారి, సంజీవరాజుకు ఘన సన్మానం



కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి)
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షురాలు పొన్నెకంటి జయకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమాచార కమిషనర్ దేశాల భూపాల్ హాజరై ప్రసంగించారు. అనంతరం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి కలిసి పొన్నెకంటి జయకుమారి, పొన్నెకంటి సంజీవరాజులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, జాతీయ సహాయ కార్యదర్శి అన్నవరం సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో అర్హులందరికీ జీవో 76 పట్టాలు

**- ఆరు ప్రత్యేక బృందాలతో సర్వే.. పారదర్శకంగా పంపిణీ: ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి):
కొత్తగూడెం పట్టణ పరిధిలో పెండింగ్‌లో ఉన్న జీవో 76 పట్టాల ప్రక్రియను వేగవంతం చేసి, రెండు నెలల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ పట్టాలు అందజేస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. పట్టాల పంపిణీలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. జీవో 76 కింద మూడో విడతలో 2,241 దరఖాస్తులు అందగా, ఇప్పటికే 1,420 దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, 150 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన 821 దరఖాస్తుల పరిశీలన కోసం ఆరుగురు తహసీల్దార్ల ఆధ్వర్యంలో ఆరు ప్రత్యేక బృందాలు సర్వే చేపట్టాయని పేర్కొన్నారు. లంచాలు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. అనంతరం 12, 14, 25, 49 డివిజన్లలో రూ. 1.69 కోట్లతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్లు, బతుకమ్మ ఘాట్ తదితర పనులకు శంకుస్థాపన చేశారు. 29వ డివిజన్‌లో రూ. 30 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, అధికారులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మోదీ రాజకీయ ప్రస్థానం నవ శకానికి నాంది




నిజామాబాద్ అక్టోబర్ 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధ ప్రజాప్రతినిధిగా ప్రజాజీవితంలో విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పాత గంజి ప్రాంగణంలో నిర్వహించిన "వికసిత్ భారత్" సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. సభ అనంతరం పాత గంజి నుంచి శివాజీ చౌక్ వరకు భారీ సేవా జ్యోతి కలశ యాత్ర బైక్ ర్యాలీని చేపట్టారు.
ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ 25 ఏళ్ల పరిపాలనా ప్రస్థానం భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక నవశకానికి నాంది పలికిందని కొనియాడారు. జీవితంలో ఎన్నడూ బ్యాంకు గుమ్మం తొక్కని కోట్లాది మంది నిరుపేదలకు జన్ ధన్ ఖాతాలు తెరిపించి దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశారు. కట్టెల పొయ్యి పొగతో అనారోగ్యం బారిన పడుతున్న కోట్లాది మంది పేద తల్లులు, అక్కాచెల్లెళ్లకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. పీఎం అవాస్ యోజన' ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడంతో పాటు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా అన్నదాతల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు. గతంలో ఉగ్రవాదులు దాడులు చేస్తే శాంతి చర్చల పేరిట కాలయాపన చేసేవారని కానీ నేడు మోదీ నాయకత్వంలో సరిహద్దులు దాటి సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిన బలమైన సైనిక సత్తాను ప్రపంచానికి చాటామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాష్ట్రంలో ఎటువంటి అవినీతి లేని పారదర్శక డబుల్ ఇంజిన్ పాలన తీసుకురావడానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ మంత్రంతో దేశాన్ని ప్రపంచ అగ్రపీఠం వైపు నడిపిస్తున్న మోదీ కి సారంగాపూర్ ఆంజనేయ స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ నాయకుడికి సాధ్యం కాని రీతిలో అలుపెరుగని ప్రజాసేవ చేస్తున్న ఏకైక కర్మయోగి నరేంద్ర మోదీ అన్నారు. దీపావళి వంటి పండుగలను సైతం స్వంత కుటుంబంతో కాకుండా దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికుల మధ్య గడుపుతూ 140 కోట్ల భారతీయుల రక్షణ, క్షేమం కోసం రోజుకు 18 గంటలకు పైగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రపంచస్థాయి ఎక్స్ ప్రెస్, అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయాలు, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ రైళ్లు నవభారత అభివృద్ధి వేగానికి అద్దం పడుతున్నాయని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రాంతీయ రైల్వే ప్రాజెక్టులు. జాతీయ రహదారుల విస్తరణను మోదీ శరవేగంగా పూర్తి చేయిస్తున్నారని కొనియాడారు. 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అగ్రరాజ్యంగా మార్చడమే లక్ష్యంగా మోదీ వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తున్నారని, స్వయం సమృద్ధ, స్వావలంబన కలిగిన దేశ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న, గంగాధర్, భరత్ రెడ్డి, నగ్గొల్ల లక్ష్మి నారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, న్యాలం రాజు, రాంచందర్, సురేందర్, బొబ్బిలి వేణు, విజయ్ కృష్ణ, ఓం సింగ్, పిల్లి శ్రీకాంత్, వంశీ గౌడ్, జిల్లా పదాధికారులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బిజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కొత్తగూడెం 1టౌన్ సీఐగా బాధ్యతలు తీసుకున్న సముద్రాల జితేందర్

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం.. చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు**




కొత్తగూడెం, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి)
1టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జితేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన కరుణాకర్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో జితేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీఐ జితేందర్ మాట్లాడుతూ 1టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నూతన సీఐ జితేందర్‌కు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# సేవా సంకల్ప్ కార్యక్రమంలో నాయకులు







నిర్మల్/అక్టోబర్ 07(తెలంగాణ వాణి ప్రతినిధి)
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సేవా సంకల్ప్,అఖండ జ్యోతి యాత్రలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, భైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా నాయకులు,కార్యకర్తలు సేవా భావంతో ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని తుమొల్ల దత్తాత్రి సూచించారు.

# అసలే నీటీకరువు వృధాగా పోతున్న నీరు

చిగురుమామిడి అక్టోబర్ 07 ( తెలంగాణ వాణి విలేఖరి)



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, ముదిమానిక్యం గ్రామ చివరిలో వున్న మిని వాటర్ ట్యాంక్ నుండి వృధాగా పోతున్న నీరు, భూగర్భ జలాల అడుగంటి పోతున్నాయి, మరి కొన్ని గ్రామాలలో నీటికోసం కాళి బిందెలతో, ధర్నాలు, చేస్తున్నారు, మరికొన్ని,గ్రామాలలో ఇలా నిటీని వృధ చేస్తున్నా మరికొందరు, తెలంగాణలో నీటి కోసం యుద్దాలు జరిగే రోజులు వస్తాయని ప్రముఖులు చెపుతున్న పట్టించుకోని ప్రజలు, ప్రజాప్రతితులు, అధికారులు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం , అక్టోబర్ 8 , 2026

# టీవీఎస్ కొత్త మోడల్ ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన డిఎస్పి మధుసూదన్ రెడ్డి



**చౌటుప్పల్, అక్టోబర్ 7(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో టీవీఎస్ సాయిస్ఫూర్తి మోటార్స్ లో 113 జూపిటర్ డిటి ఎస్ ఎక్స్ సి కొత్త మోడల్ ను బుధవారం చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మథ కుమార్, ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్ ప్రారంభించినారు. షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ సాయిస్ఫూర్తి షోరూం పై మీరు చూపించే విశ్వాసం మరువ లేమని కొనియాడారు అదేవిధంగా ఇప్పుడు కొత్త వెహికల్ దసరా, దీపావళి పండుగల సందర్భంగా అద్భుతమైన డిస్కౌంట్ లో మీ ముందుకు రావడం జరిగింది. ఈ సువర్ణ అవకాశాన్ని చౌటుప్పల్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అదేవిదంగా రూ.1000 నుండి రూ.10వేలు వరకు దసరా మరియు దీపావళి ఆఫర్స్ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.వాహనాన్ని బుక్ చేసుకోవాల్సిన వారు 8143732248 - 9676333248 నెంబర్లను సంప్రదించాగలరని కోరారు.టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్, కౌన్సిలర్ లు ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, పిల్లల మర్రి మధుసూదన్, నాయకులు అలె చిరంజీవి,ఉప్పుగుల నాగరాజు, చెరుకు లింగస్వామి, షోరూం యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో కిసాన్ మేళా

## రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన



**కొమురవెల్లి అక్టోబర్.7( తెలంగాణ వాణి ప్రతినిధి)**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు రానున్న రబీ (యాసంగి) సీజన్‌లో నీటి అవసరం అధికంగా ఉండే వరి పంట సాగుకు దూరంగా ఉండి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని కిసాన్ మేళాలో అవగాహన కల్పించారు.

వ్యవసాయ సాంకేతిక సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, వ్యవసాయ నిపుణులు ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతపై అనిశ్చితి ఉన్నందున రానున్న రబీ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా నీటి వనరులను కాపాడుకోవడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా చూడవచ్చని తెలిపారు.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు మరియు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎఇఓ రవళి, మర్రి ముత్యాల క్లస్టర్ భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య




యాదవ్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ పరుశురాములు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతల రమేష్, గంగుల ఐలయ్య, కానుగుల శ్రీనివాస్, తాడూరి రమేష్, మల్లేష్ దువ్వల శ్రీకాంత్ వ్యవసాయ శాఖ అధికారులు, రైతు ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.